MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక








ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 27 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## 2027 డిసెంబర్ నాటికి

# పోలవరం పూర్తి



- ఇప్పటికి రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని
- పోలవరంలో నీళ్లు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తాం
- రాజకీయ వివక్షతో పోలవరం.. ప్రాజెక్టుకు తీవ్ర నష్టం... ఇప్పటికి 73 శాతం పనులు పూర్తి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇప్పటికి రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత తమ ప్రభుత్వానిదని చంద్రబాబు అన్నారు. పోలవరంలో నీళ్లు వదిలే ముందే, 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తి చేస్తామని కూడా సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. పోలవరం ప్రాజక్టులో భూములు కోల్పోయిన బాధితులకు పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామన్నారు. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చిందని, సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని అన్నారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామని నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగిందని చంద్రబాబు చెప్పారు. వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్న విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అధికారంలోకి - మిగతా3లో

# పిఠాపురం అభివృద్ధిలో మరో ముందడుగు



- పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి
- క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలి
- నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పిఠాపురం అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు పర్యటించారు. పిఠాపురం అభివృద్ధి పనులపై ఇవాళ(గురువారం) అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి వారం సమీక్ష చేపట్టాలి... క్షేత్ర స్థాయిలో - మిగతా3లో

# ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

- ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- పేదలతో తానుండాలనేదే తన జీవితాశం
- నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నాం
- పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తాం
- మత సామరస్యాన్ని కాపాడుతూ.. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలాపైకి తీసుకొస్తాం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మైనార్టీలకు అండగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం విజయవాడలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ఈ కార్యక్రమం లో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదలతో తానుండాలనేదే తన జీవితాశమయని ఆయన పేర్కొన్నారు. నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నామని ఆయన వివరించారు. పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తామన్నారు. అలాగే వక్ఫ్ బోర్డు ఆస్తులని కాపాడతామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత సామరస్యాన్ని - మిగతా3లో

## బీసీ హాస్టల్ విద్యార్థి

# దుర్మరణం బాధాకరం



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- వార్డెన్ సస్పెన్షన్ కు ఆదేశం
- విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి
- తల్లిదండ్రుల కంట కన్నీరు రానీయొద్దు : మంత్రి సవిత

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తూ, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెందుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన - మిగతా3లో

# వైసీపీ హయాంలో బడా స్కాం



-మొదటిపేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ఆరు నెలల్లో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతిమయమైన ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. మద్యం కుంభకోణంలో పాత్రధారులు, సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీలో మద్యం కుంభకోణం అతి పెద్ద స్కాం అన్నారు. ఢిల్లీలో కన్నా ఏపీలోనే మద్యం స్కాం ఎక్కువ అని టీడీపీ ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు పార్లమెంటులో చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. జగనే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని నడిపించారని విజయసాయి రెడ్డి చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మద్యం తయారీ నుంచి అమ్మకం వరకు అన్నింటిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. జగన్ తన ఆదాయం పెంచుకుని... రాష్ట్ర ఆదాయం తగ్గించారని మండిపడ్డారు. నాసిరకం మద్యం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని విమర్శించారు. అసలు మద్యం అమ్మకాలు, వచ్చిన ఆదాయంపై విచారణ జరుగుతుందని చెప్పారు. సిట్ వేసిన సాయంత్రమే ఫైళ్లను తగులపెట్టారన్నారు. అన్నీ విచారణ పూర్తి అయ్యాక తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బియ్యం కేసు ఇంకా మూయలేదు... తమపై అనవసరంగా మాట్లాడే వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక




**కర్నూలు :** వైసీపీ హయంలో ఆంధ్రప్రదేవ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవ డంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పోరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జివిస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్ ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్ఆర్ మీడియా సంస్థలకు లబ్ధి చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈ ఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.

**76 పేజీల నివేదిక?**

డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్ళించారు. తాత్కలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

# కాకాణికి బిగిస్తున్న ఉచ్చు

**నెల్లూరు :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్దమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపధ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ్ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ్ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపథ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తే మాజీ మంత్రి కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టి చెరుకూరు బీసీ హాస్టల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికందికొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణాతీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించామన్నారు.

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి...

హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వార్డెన్లకు, ఇతర సిబ్బందికి మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రభుత్వంపైనా, అధికారులపైనా నమ్మకంతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పుతున్నారన్నారు. తల్లిదండ్రులు కంటనీరు పెట్టకుండా, గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉందన్నారు. వట్టిచెరుకూరు వంటి ఘటనలు చోటుచేసుకోడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దని స్పష్టంచేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత స్పష్టంచేశారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి



-మొదటిపేజీ తరువాయి

వచ్చాక వైసీపీ ప్రభుత్వం పైసా కూడా విదల్చలేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్వాసితులతో బాబు ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పై విధంగా వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. జూన్ 2 దాటితే రెండు రాష్ట్రాలు బిల్లును ఆమోదిం చాలి. ఆ ఏడు మండలాలను ఏపీకి ఇవ్వడం ప్రాజెక్టుకు దోహదమైంది. ప్రాజెక్టును పూర్తి చేయగలమనే ధీమాతో ముందుకెళ్లాం. పోలవరం ప్రాజెక్టును 73 శాతం పూర్తి చేశాం. పోలవరంపై 82 సార్లు వర్చువల్‌గా సమీక్షించాను. ప్రాజెక్టు ఆలస్యమవుతుందని పట్టిసీమ నిర్మాణం చేపట్టాం. ఎడమ ప్రధాన కాలువ పనులు కూడా వేగవంతం చేశాం. వైకాపా హయాంలో జరిగిన తప్పు.. చరిత్ర క్షమించరాని నేరం. జాతీయ ప్రాజెక్టు, ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. గతంలో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న సంగతి కూడా ఎవరికీ తెలియదు. కాఫర్‌డ్యామ్ సకాలంలో పని చేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. ఊహించని నష్టం జరిగింది. ఐదేళ్లు ఏమీ చేయలేని పరిస్థితి. పీపీఏ అథారిటీ, కేంద్ర ప్రభుత్వం ముందే చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఒకసారి

ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి లాంటి ప్రాజెక్టు దెబ్బతినే పరిస్థితి తీసుకొచ్చారు. పోలవరం విషయంలో నిపుణుల కమిటీ పరిశీలించింది. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయ కక్షలతో రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టుపై కక్ష తీర్చుకున్నారు. డయాఫ్రమ్‌వాల్‌జి నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతోంది. 2020లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 2027 డిసెంబర్‌కు పూర్తయ్యే పరిస్థితి ఏర్పడింది” అని చంద్రబాబు అన్నారు. ఈ ఉదయం పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

## ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

-మొదటిపేజీ తరువాయి



కాపాడుతూ.. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలాపైకి తీసుకొస్తామని తెలిపారు. ముస్లిం మైనార్టీలతో తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచీ అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకొన్నారు. సమైఖ్య ఆంధ్రలోనైనా..

నవ్యాంధ్రలోనైనా ముస్లింలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఉర్థూని రెండో భాషగా గుర్తించటంతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కాపాడుతూ వచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. అలాగే హైదరాబాద్, కర్నూల్‌లో ఉర్థూ విశ్వవిద్యాలయాలు తీసుకొచ్చామన్నారు. ఇక హైదరాబాద్, కర్నూల్, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా తోఫా ఇవ్వటంతో పాటు ఇమామ్‌లు, మౌజమ్‌లను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో కంటే ఈ సారి రూ. 1,300 కోట్లు అదనంగా మైనార్టీలకు కేటాయించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతీ పేదవాడినిపైకి తీసుకొచ్చే కార్యక్రమమే పీ4 అని ఆయన అభివర్ణించారు.

రంజాన్ మాసంలో ఈ రోజు మీ అందరికి కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా అందరికి సీఎం చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత 40 ఏళ్లుగా తాను సైతం రంజాన్ మాసంలో భాగస్వామ్యం అవుతున్నానన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వంతోపాటు ధార్మికచింతన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు.

ఉదయం నుంచి ఖురాన్ చదవడం.. ఇతరలుకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నారంటూ ముస్లిం సోదరులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. పాజిటీవ్ ఆలోచనలతో.. అందరూ బాగుండాలని పని చేస్తున్నారని తెలిపారు. ఖురాన్ నేర్పించిన మంచి గుణం.. డబ్బులున్నవాళ్లు పేదలకు సాయం చేయడమన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి సీఎం చంద్రబాబు నమాజ్ చేశారు.

## పిఠాపురం అభివృద్ధిలో మరో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి


పురోగతిని పరిశీలించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహారించాలని ఆదేశించారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నామని స్పష్టం చేశారు. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాంతిభద్రతల అంశంపై సంబంధిత విభాగం ఉన్నతాధికారులు, రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ధ్వజారోహణంతో వైభవంగా
# శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 27:** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కంకణ బట్టర్ శ్రీ భరత్ కుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో ఉదయం 9.15 నుండి 9.30 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోపాటు సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు.


అంతకుముందు ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామివారు, ధ్వజపటము, చక్రతాళ్వారులకు తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు ఆస్థానం జరిగింది.

తరువాత ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి



ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

కాగా, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరుగనుంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, టీటీడీ ఆగమ సలహాదారు సీతారామాచార్యులు, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకరన్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పిఎమ్ -జన్మాన్ కింద ఎపికి రూ. 555 కోట్లు
# విలువైన 612 కి.మీ రహదారి పనులు మంజూరు

- కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉకే వెల్లడి
- పిఎం-జన్మాన్ కింద రోడ్డు కనెక్టివిటీ పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధి న్యూఢిల్లీ మార్చి 27:** ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రధాన మంత్రి జన్మాన్ (PM JANMAN) రహదారి అనుసంధాన భాగం కింద ఇప్పటి వరకు 206 రహదారులకు ప్రతిపాదనలు అందుకోగా మొత్తం మంజూరు చేసింది. ఇంకా 9.77 కి.మీ పొడవు రహదారి, 27 లాంగ్ స్పాన్ బ్రిడ్జిల (LSBs) ప్రతిపాదనను ఎపి గవర్నమెంట్ ఎమ్.ఐ.ఎస్. (Management Information System) లో నమోదు చేసిందని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉకే వెల్లడించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు కలిసి పార్లమెంట్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు గురువారం ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రధాన్ మంత్రి జన్మాన్ కింద రహదారి అనుసంధానం కోసం చేపట్టిన కార్యక్రమాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD) అమలు చేస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా హేతుబద్ధ గిరిజన గుంపులు (Particularly Vulnerable Tribal Groups) వుండే ప్రాంతాల్లో 2023-2024 ఏడాదిలో 315.538 కిమీ పొడవు రహదారికి, 130 రహదారి పనులు మంజూరు కాగా, రూ.280.53 కోట్లు, 2024-2025 లో 297.180 కిమీ పొడవు రహదారికి 76 రహదారి పనులు మంజూరు కాగా, రూ.275.07 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా ఎపిలో 612.718 కిమీ పొడువు రహదారికి 206 రహదారి పనులు మంజూరు కాగా, అందుకు రూ.555.60కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. అలాగే పిఎమ్-జన్మాన్ కింద మంజూరైన రహదారి పనుల పనితీరును పరిశీలించేందుకు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD) ద్వారా ఎటువంటి ప్రత్యేక అధ్యయనం చేపట్టలేదన్నారు..



# అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలి





- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 27 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజలులితహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్ కార్యాలయాలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.

- ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణాలను సరైన విధంగా నిర్వహణ చేయాలని, రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని మరియు కార్యాలయాలకు వచ్చే పిటిషనర్లతో సత్ప్రవర్తనతో ఉండాలని తగిన సూచనలు జారీ చేశారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ కంబదూరు ఎంపీపీ ఎన్నికల సందర్శన/తనిఖీకి పరిశీలకుడిగా హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత కంబదూరులోని %మీూా% పాయింట్‌ను జెసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్లు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.2.45 కోట్లు విరాళం





**అంకుశం న్యూస్ తిరుమల మార్చి27:** టీటీడీ నిర్వహిస్తున్న వివిధ పథకాలకు గురువారం రూ.2.45 కోట్లు విరాళంగా అందింది. చెన్నైకు చెందిన జినేశ్వర్ ఇన్ ఫ్రా వెంచర్స్ సంస్థ టీటీడీ ఎస్ వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించగా, శ్రీలంకకు చెందిన ఓ దాత అన్న ప్రసాదం ట్రస్టుకు మరో రూ.కోటి విరాళంగా అందించారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బీపీవో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

# డీలర్ల సమస్యలను పరిష్కరించండి..



ధర్మవరం ఆర్ డి ఓ కి వినతి

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 27:** ధర్మవరం డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలానికి చెందిన డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డిఓ మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి తో పాటు స్టోర్ డీలర్లు మాట్లాడుతూ ప్రతినెల ఆరో ప్రకారం మాకు ఇచ్చే బియ్యం పంపిణీలో కోత విధించడం జరుగుతోందని, అలా కాకుండా పూర్తిగా మా కోటాను ఇవ్వగలిగితే ప్రజలకు తప్పకుండా అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. నిత్యావసర సరుకులు తక్కువ రావడంతో ప్రజలకు తాము ఏ విధంగా పంపిణీ చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి దశలో మా కోట రాకపోవడం, కోత కోయడం వల్ల మాతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులకు గురి కావడం సరికాదని తెలిపారు. కందిబేళ్లు మూడు నెలలు గడిచినా రాలేదని జొన్నలు రెండు నెలలు గడిచిన రాలేదని వారు తెలిపారు. స్పందించిన ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ బఫర్ వల్ల మీకు న్యాయం చేయలేకపోతున్నామని, మీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే విధంగా తాను కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

- పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి భారీగా సన్నాహాకాలు
- ముఖ్య నేతలతో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 27:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి గ్రూపులు కచ్చితంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని అనంతపురం అర్బన్ లో రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ పిలుపునిచ్చారుఅనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున టీడీపీ జెండా ఎగరాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉన్న నేపథ్యంలో విదేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి..అర్బన్ లోని టీడీపీ ముఖ్య నేతలతో ఆయన ఫోన్ లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కావడంతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. 50డివిజన్లు, నాలుగు పంచాయతీల టిడిపి నాయకులు ఈ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి చోట టీడీపీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీలోని కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. దేశ రాజకీయాల్లో టీడీపీకి ఉన్నంత కార్యకర్తల బలం మరే పార్టీకి లేదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందన్నారు. ఆవిర్భావ దినోత్సవం రోజున నిర్వహించే కార్యక్రమాల్లో అనంతపురం అర్బన్ నియోజవర్గం రాష్ట్రంలో హైలెట్ గా నిలవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు...

# హజ్రత్ టిప్పు సుల్తాన్ టీం ధర్మవరం సభ్యుల ఆధ్వర్యంలో 200 వందలకు పైగా నిరుపేదల కుటుంబాలకు రంజాన్ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం...

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 27:** ధర్మవరం పట్టణంలోని పిఆర్టి స్ట్రీట్ షాదీ మహల్ లో హజ్రత్ టిప్పు సుల్తాన్ టీం ధర్మవరం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రోజున ముస్లిం మైనార్టీ నిరుపేదల కుటుంబాలకు 200 మందికి పైగా రంజాన్ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా హజరత్ టిప్పు సుల్తాన్ (రహంతుల్లా ఆలై) ధర్మవరం టీం సభ్యుల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కరోనా లాక్డౌన్ సమయంలో దాతల సహకారంతో ఆక్సిజన్ సిలిండర్స్ అందించామని అదేవిధంగా ప్రతి నెల కొన్ని కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి రంజాన్ మాసంలో పేద ప్రజలు సంతోషంగా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో 200 వందల మందికి పైగా పేద



కుటుంబాలకు సరుకులు అందజేశామని తెలిపారు దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హజరత్ టిప్పు సుల్తాన్ రహంతుల్లా ఆలై ధర్మవరం టీం సభ్యులతోపాటు ధర్మవరం టౌన్ ముస్లిం మైనారిటీ పెద్దలు, మత గురువులతో పాటు తదితరులు పాల్గొన్నారు.....

# జి.బి.ఆర్ లో - వినూత్నంగా
# రీతిలో' ఘనంగాసైన్స్ ఒడిస్సీ' కార్యక్రమం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 27:** జి.బి.ఆర్ ఏసీ క్యాంపస్ 3 వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు ది సైన్స్ ఒడిస్సీ కార్యక్రమం అత్యంత ఘనంగా, వినూత్నంగా జరిగింది . ఈ కార్యక్రమంలో జి.బి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ శ్రీ జి.హరిప్రసాద్ ,హైస్కూల్ హెచ్.ఎం రామారావు , ప్రైమరీ హెచ్.ఎం భువనేశ్వరి , ప్రీ ప్రైమరీ హెచ్.ఎం కామాక్షి , ఏసి క్యాంపస్ హెచ్.ఎం వరలక్ష్మి ,మేనేజ్మెంట్ ఇన్ ఛార్జ్ శ్రీ వెంకట రెడ్డి గారు , ఇన్ ఛార్జ్ మహర్షి వెంకట రెడ్డి , అకాడమిక్ కో-ఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు,రోబోటిక్స్,సైబర్ సెక్యూరిటీ మొదలగు విజ్ఞానదాయకమైన సెమినార్ మరియు వీడియో ప్రెజెంటేషన్స్ చాలా అద్భుతంగా అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ పూర్వపు ప్రిన్సిపల్ శ్రీ గొలుగూరి జగన్నాథ రెడ్డి , డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ శ్రీ



పాపిరెడ్డి ,గేమ్స్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి , ఏవో ఆచారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరిగి వారు భావి భారత శాస్త్రవేత్తలు,ఇంజనీర్లు,డాక్టర్లుగా తయారు కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల ప్రతిభా పాటవాలను కొనియాడారు. ఈ సందర్భగా జి.బి.ఆర్ విద్యాసంస్థ ల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేసారు.

# నీల్లు ఎవరు తెచ్చారో నిలదీయండి





**- ఆత్మకూరు మండల ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**


**- తలుపూరులో రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత**

**- ఎయిర్ పోర్టు గురించి ఆందోళన వద్దు**

**- ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్న ఎమ్మెల్యే సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 27:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామనిఆత్మకూరు మండలంలో ఎవరు అభివృద్ధి చేశారో..ఎవరు నీల్లు తెచ్చారో వైసీపీ నాయకుల్ని ప్రజలు నిలదీసి అడగాలని రాప్తాడ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం తలుపూరులో నూతన రోడ్డును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతపురం-కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ యాన్స్ స్కూల్ నుంచి తలుపూరు గ్రామం వరకు 1.20కోట్ల నిధులతో నిర్మించిన బిటి, సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సమయంలో రోడ్డు కావాలని అడిగిన విషయాన్ని గుర్తు చేశారు. రోడ్డు కచ్చితంగా వేయిస్తామని.. రోడ్డు వేశాకే గ్రామానికి వస్తానని చెప్పానని..ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేయించినట్టు చెప్పారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల నిధులతో హై మాస్ లైట్స్ కూడా ఏర్పాటు చేసినట్టు వివరించారు. గ్రామాల్లో ఇటీవల వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఇలాంటి వారిని గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో ఉండగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని.. ఇప్పుడు నాయకులు ఇలా మాట్లాడటం ఏంటని ఆమె గట్టిగా నిలదీయాలన్నారు. గ్రామాల్లో కక్షలు సృష్టించే వారుంటారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మనం చేసిన అభివృద్ధి గురించి చూపించాలన్నారు. మరోవైపు సంక్షేమ పథకాలు రాలేదన్న ఆలోచన మందిలో ఉందని.. ఎవరూ అపోహాలు పెట్టుకోవద్దని కచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు వస్తుందని.. మీ భూములు తీసుకుంటారన్న ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం అలాంటి ఆలోచన చేయలేదన్నారు. కలెక్టర్ల సమావేశంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికి గురించి ఎక్కడా చెప్పలేదన్నారు. మీరు ఎవరో చెప్పే పుకార్లు నమ్మవద్దని.. దీనిపై త్వరలోనే కలెక్టర్ ను కలిసి స్పష్టత ఇస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు....

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బిజెపి ఎంపీపీగా తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయం-ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 27:** బిక్కవోలు ఎంపిపి గా బిజెపికి చెందిన తేతలి సుమ ఎన్నికైన సందర్భంగా MLA నల్లమిల్లి మాట్లాడుతూ...
తొమ్మిది మాసాల క్రితం అనపర్తి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నిక కూడా అహంకారానికి, ఆత్మవిశ్వాసానికి మధ్య జరిగింది. తొమ్మిది మాసాల తర్వాత కూడా అదే విషయం ఇక్కడ రుజువైంది. బిక్కవోలు మండల ప్రజాపరిషత్ లో గత మూడున్నరేళ్ళు దారుణమైన పాలన జరిగింది. రెండు జంటలు సాగించిన అహంభావ పాలనలో యంపిటిసిలను గానీ, సర్పంచ్ లను గానీ దారుణంగా అవమానింపబడి ఇబ్బందులు పడటం చూసాం. నాటి ఎమ్మెల్యే దంపతులు, ఎంపిపి దంపతుల అరాచకం నడచింది.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధులను పార్టీతో సంబంధం లేకుండా గౌరవించడం జరుగుతూ వస్తుంది. నాడు నరేంద్రమోడీ సారధ్యంలో కేంద్రం స్థానిక సంస్థలకు ఇచ్చిన నిధులను జగన్ సర్కార్ ప్రక్కదారి పట్టిస్తే నేడు చంద్రబాబు సర్కారు కేంద్ర నిధులను నేరుగా స్థానిక సంస్థల ఖాతాలో వేసి వాటిని బలపరుస్తూ వస్తుంది నేడు ఈ తొమ్మిది మాసాల పాలనలో నియోజకవర్గం నాలుగు మండలాలలోను దాదాపు 80 కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులు చేసాం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజన్ సర్కార్ ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడాన్ని సగర్వంగా చెపుతున్నాను.. గత ఐదేళ్ళు ఏం చేసారో చెప్పమని అడుగుతున్నా.. పదవులు ఉన్నాయనే అహంకారం తప్ప నాడు వైసిపి నాయకులు చేసిందేమీ లేదు. నేడు ఇంతమంది యంపిటిసిలు బిజెపిలోకి రావడానికి కారణం గత పాలకుల అహంకారాన్ని తుంచేయడం కోసమే.. వారంతా చెప్పిందొకటే.. అధికారం ఉన్నన్నాళ్ళు అనుభవించి ఇపుడు అది పోగానే నాయకత్వాన్ని వదిలేసే వారు మాకొద్దు. నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించే నాయకత్వం మాకు కావాలి అని చెపుతున్నారు. ఈరోజు వారంతా బిజెపిలో చేసి రాష్ట్రంలోనే బిజెపికి మొట్టమొదటి యంపిపి ని అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా... ఈ గెలుపు కోసం కృషి చేసిన మండల, గ్రామస్థాయి నేతలందరికీ ధన్యవాదాలు చెపుతున్నా బిక్కవోలు ఎంపీపీ గా తేతలి సుమ కి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు. బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ కి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్,బిక్కవోలు మండల ఎంపీటీసీలు, అనపర్తి నియోజకవర్గం NDA నాయకులు,కార్యకర్తలు.

# ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి**

**అంకుశం న్యూస్ కడప మార్చి 27:** ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి వెల్లడించారు. ఒంటిమిట్టలో జరుగుతున్న పనులను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మాంతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 5వ తేదీ నుండి 15 వ తేదీ వరకు జరుగనున్న శ్రీకోదండరామస్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు 5వ తేదీ అంకురార్పణ జరుగనుందని తెలియజేశారు. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి జరుగనుండగా, 11వ తేదీ శ్రీసీతారాముల కల్యాణోత్సవం జరుగనుందన్నారు. భక్తుల రద్దీ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టిటిడిలోని వివిధ విభాగాల అధికారులు ప్రణాళిక బద్దంగా పనులు చేస్తున్నారని వివరించారు. 2015 నుండి ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణం రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీసీతారాముల వారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారన్నారు. కల్యాణ వేదిక వద్ద భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలోను, ఆలయ పరిసర ప్రాంతాలలో మరింతగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, భక్తులు వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్ లను,





అన్నప్రసాదాల పంపిణి, భక్తులకు స్వామివారి తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు వీలుగా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీసీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. అంతకుముందు అదనపు ఈవోకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అటు తర్వాత ముఖ్యమంత్రివర్యులు వచ్చే మార్గాలను, ఆలయ పరిసరాలు, కల్యాణవేదిక, క్యూలైన్లు, భక్తులకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అటు తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో చర్చించారు.
ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, ట్రాన్స్ ఫోర్ట్ జీఎం శేషా రెడ్డి, విజిఓలు రామ్ కుమార్, శ్రీమతి సదాలక్ష్మి, అన్నప్రసాద విభాగం ప్రత్యేకాధికారి జీవిఎల్ ఎన్ శాస్త్రీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు**

06.04.2025 (శ్రీరామ నవమి) - వృషభ లగ్నంలో ఉ. 9.30- 10.15 గం.ల మధ్య ధ్వజారోహణం, సా.7 గం.లకు శేష వాహనం
07-04-2025 వేణుగాన అలంకారం హంస వాహనం
08-04-2025 వటపత్రసాయి అలంకారం సింహ వాహనం
09-04-2025 నవనీతకృష్ణ అలంకారం హనుమంత వాహనం
10-04-2025 మోహినీ అలంకారం గరుడసేవ
11-04-2025 శివధనుర్భాణ అలంకారం శ్రీ సీతారాముల కల్యాణం (రాఎం 8.30 గంఎలకు), గజవాహనం.
12.-04-2025 రథోత్సవం
13-04-2025 కాళీయమర్ధన అలంకారం అశ్వవాహనం
14-04-2025 చక్రస్నానం ధ్వజావరోహణం(రాఎం 7 గంఎం)
15-04-2025 - పుష్పయాగం(సాఎం 6 గంఎం).

## కాపవరం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్తి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 27:** బిక్కవోలు మండలం కాపవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవానికి హాజరైన అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వీరివెంట సత్యంశెట్టి వెంకటరమణ ((గ్రామ సర్పంచ్) , మారెళ్ళ భీష్ముడు (ఎంపిటిసి సభ్యులు) , చవల సూర్య నారాయణ ( మాజీ సర్పంచ్) , సలాది దొరబాబు , గంగులూరి డేవిడ్ రాజు , పుంతం వెంకట్రావు , సత్యంశెట్టి లక్ష్మణ్ రావు , కోసిన దివానం , సత్యంశెట్టి గోవిందు , సత్యంశెట్టి చంద్రబాబు, మంచినీళ్ళ చంద్రం, బిందె నాని, సత్యంశెట్టి గోవిందరాజు , ఈలి నారాయణ రావు, సన్నపు వీరబాబు , కొట్టు బుజ్జి , కొట్టు వీరవేంకటరావు తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి జూడో పోటీలకు చిగిచెర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని లాస్య రెడ్డి ఎంపిక.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 27:**జాతీయ స్థాయి జూడో పోటీలకు ధర్మవరం మండల పరిధిలోని చికిచర్ల గ్రామములోని ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న లాస్య రెడ్డి ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, పిడి.ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ జూడో పోటీల్లో లాస్య రెడ్డి అనే విద్యార్థిని 48 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించడం జరిగిందన్నారు. అనంతరం ఈ విద్యార్థిని జాతీయ పోటీలకు అర్హత సాధించడం జరిగిందన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలు ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉత్తరాఖండ్ లో జరిగే జూనియర్ జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడల పట్ల కూడా అత్యంత ఆసక్తి చూపించడం జరుగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు పిడి, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు లాస్య రెడ్డికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన రామేశ్వరం వైస్ ప్రెసిడెంట్



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 27:** అనపర్తి మండలం రామవరంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారి సమక్షంలో పెదపూడి మండల వైసీపీ నాయకులు రామేశ్వరం గ్రామ వైస్ ప్రెసిడెంట్ దుళ్ల వీరవెంకట సత్యనారాయణ,వార్డ్ మెంబర్ వానపల్లి శివగంగ,మహాలక్ష్మి టెంపుల్ ఛైర్మన్ కోలా లోవ ప్రసాద్ గార్లకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్,మాజీ జడ్పీటీసీ నూరుకుర్తివెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం 18 వ వార్డు గాంధీనగర్ లో ఇంటింటికి వెళ్లి ఈ కెవైసి చేపిస్తున్న టిడిపి వార్డ్ ఇంచార్జ్ కత్తుల బాబ్జి



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 27:** ధర్మవరం పట్టణం సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ గారు సూచన మేరకు ధర్మవరం 18 వ వార్డు గాంధీనగర్ సచివాలయం ఈ కెవైసి అవగాహన కార్యక్రమం జరిగింది అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు సర్వే ప్రాముఖ్యతను వివరించారు ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్టోర్ డీలర్ నాగరాజు, 18 వ వార్డు టిడిపి ఇంచార్జ్ కత్తుల బాబ్జి , తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ నెలలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 27:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఏప్రిల్ నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.
- ఏప్రిల్ 1న మంగళ వారం ఉదయం 8 గంటలకు అష్టదళ పాదపద్మారాధన సేవ.
- ఏప్రిల్ 4, 11, 18, 25వ తేదీలలో శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు వస్త్రాలంకరణ సేవ, అభిషేకం.
- ఏప్రిల్ 9న ఉదయం 8 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం.- ఏప్రిల్ 22న శ్రవణ నక్షత్రం సందర్భంగా ఉదయం 10.30. గంటలకు కల్యాణోత్సవం

## అనపర్తిలో ఘనంగా కార్పెంటర్స్-డే వేడుకలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** మార్చి 27 కార్పెంటర్స్ డే పురస్కరించుకుని అనపర్తి కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పెంటర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పెంటర్స్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ వాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా అధికారులను, నాయకులను కలిసి కార్పెంటర్ల సమస్యల పరిష్కారించాలని అభ్యర్థించారు. కార్పెంటర్లు కూటమి నేతలను కలిసిన సందర్భంగా కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బిలి బుచ్చయ్య, కార్యదర్శి గాజుల వెంకట మహేష్, కోశాధికారి షేక్ నాగూర్ బాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.